# మనదేశంలో అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రం ఏది?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1.** భారతదేశంలో మొదటి ఇనుము-ఉక్కు పరిశ్రమను ఎక్కడ నెలకొల్పారు?
1) జంషెడ్‌పూర్ 2) కుల్టీ
3) భద్రావతి 4) బర్న్‌పూర్

**2.** భద్రావతి ఇనుము – ఉక్కు కర్మాగారాన్ని ఏ రాష్ట్రంలో నెలకొల్పారు?
1) పశ్చిమ బెంగాల్ 2) జార్ఖండ్
3) ఒడిశా 4) కర్ణాటక

**3.** స్వాతంత్ర్యానంతరం భారీ ఇనుము – ఉక్కు కార్మాగారాలను ఎన్నో పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించారు?
1) 1 2) 4 3) 6 4) 2

**4.** రూర్కెలా ఇనుము-ఉక్కు కర్మాగారం ఏ నది ఒడ్డున ఉంది?
1) మహానది 2) సువర్ణరేఖ
3) బ్రాహ్మణి 4) గోమతి

**5.** దేశంలోని భారీ ఇనుము-ఉక్కు కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
జాబితా – I
i) భిలాయ్ ఇనుము – ఉక్కు కర్మాగారం
ii) బొకారో ఇనుము- ఉక్కు కర్మాగారం
iii) రూర్కెలా ఇనుము- ఉక్కు కర్మాగారం
iv) దుర్గాపూర్ ఇనుము – ఉక్కు కర్మాగారం
జాబితా – II
a) పశ్చిమబెంగాల్ b) ఛత్తీస్‌గఢ్
c) జార్ఖండ్ d) ఒడిశా
1) i-c, ii-b, iii-a, iv-d
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-b, ii-c, iii-d, iv-a
4) i-b, ii-a, iii-d, iv-c

**6.** మన దేశంలోని ఏ పరిశ్రమకు 'విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్' అని నామకరణం చేశారు?
1) భద్రావతి ఇనుము-ఉక్కు కర్మాగారం
2) బర్న్‌పూర్ ఇనుము-ఉక్కు కర్మాగారం
3) టాటా ఇనుము-ఉక్కు కర్మాగారం
4) హీరాకుడ్ ఇనుము-ఉక్కు కర్మాగారం

**7.** 1907లో 'టిస్కో'ను జెంషెడ్ టాటా ఎక్కడ స్థాపించారు?
1) షిమోగా 2) సక్చి
3) దుర్గ్ 4) బర్ద్వాన్

**8.** దేశంలోని భారీ పరిశ్రమలు, వాటి ఏర్పాటుకు సహాయం చేసిన దేశాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) దుర్గాపూర్ ఇనుము ఉక్కు పరిశ్రమ – బ్రిటన్
2) బొకారో ఇనుము ఉక్కు పరిశ్రమ – అమెరికా
3) భిలాయ్ ఇనుము ఉక్కు పరిశ్రమ – యు.ఎస్.ఎస్.ఆర్
4) రూర్కెలా ఇనుము ఉక్కు పరిశ్రమ – పశ్చిమ జర్మనీ

**9.** 'టిస్కో'కు సంబంధించి కింది వాటిలో సరైన వాక్యం ఏది?
1) దీన్ని జార్ఖండ్‌లో స్థాపించారు
2) దేశంలో ప్రస్తుతం ఉన్న ఇనుము-ఉక్కు కర్మాగారాల్లో ఇది అతి పురాతనమైంది
3) ఇది ఒక ప్రైవేట్ వ్యక్తి నెలకొల్పిన మొదటి ఇనుము – ఉక్కు పరిశ్రమ
4) పైవన్నీ సరైనవే

**10.** భారతదేశంలో అతి పెద్ద ఇనుము-ఉక్కు పరిశ్రమ ఏది?
1) భిలాయ్ 2) దుర్గాపూర్
3) బొకారో 4) రూర్కెలా

**11.** కింది వాటిలో రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్మించని ఇనుము-ఉక్కు పరిశ్రమ ఏది?
1) భిలాయ్ 2) బొకారో
3) దూర్గాపూర్ 4) రూర్కెలా

**12.** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఏ దేశ సహకారంతో నిర్మించారు?
1) పశ్చిమ జర్మనీ 2) బ్రిటన్
3) రష్యా 4) అమెరికా

**13.** 'అల్యూమినియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' ఎక్కడ ఉంది?
1) జయకేనగర్ 2) అలంపూర్
3) హీరాకుడ్ 4) బేలూరు

**14.** కింది వాటిని జతపరచండి.
జాబితా – I
i) హిందుస్థాన్ అల్యూమినియం కంపెనీ
ii) భారత్ అల్యూమినియం కంపెనీ
iii) మద్రాస్ అల్యూమినియం కంపెనీ
iv) నేషనల్ అల్యూమినియం కంపెనీ
జాబితా – II
a) మెట్టూరు b) కోరాపుట్
c) రేణుకూట్ d) కోర్బా
1) i-c, ii-b, iii-d, iv-a
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-a, iv-b

**15.** మనదేశంలో మొదటి సిమెంట్ పరిశ్రమను ఎక్కడ స్థాపించారు?
1) ముంబై 2) చెన్నై
3) భద్రావతి 4) కొట్టాయం

**16.** భారతదేశంలో అతిపెద్ద 'యాంటీ బయోటిక్స్' తయారీ కేంద్రం ఎక్కడ ఉంది?
1) రుషికేష్ 2) సింద్రీ
3) అలువ 4) నైవేలీ

**17.** 'సింద్రీ' దేనికి ప్రసిద్ధి?
1) సూక్ష్మజీవి నాశకాలు 2) ఉన్ని వస్త్రాలు
3) ఫొటో ఫిల్మ్‌లు 4) ఎరువులు

**18.** 'హిందుస్థాన్ ఫొటోఫిల్మ్ మానుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్' ఎక్కడ ఉంది?
1) దల్లా 2) ఊటీ
3) ద్వారక 4) బాన్‌మూర్

**19.** 'హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్‌'ను ఎక్కడ స్థాపించారు?
1) ఖేత్రి 2) సింగ్‌భమ్
3) రాంచీ 4) కోర్బా

**20.** మనదేశంలో మొదటి అగ్గిపుల్లల పరిశ్రమను ఎక్కడ నెలకొల్పారు?
1) హైదరాబాద్ 2) శివకాశీ
3) త్రిసూర్ 4) అహ్మదాబాద్

**21.** దేశంలో లక్కను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఏది?
1) బిహార్ 2) జార్ఖండ్
3) తమిళనాడు 4) కేరళ

**22.** ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ ఎక్కడ ఉంది?



1) పెరంబుదూర్ 2) కపుర్తలా
3) పాటియాలా 4) వారణాసి

**23.** కింది వాటిలో రూప్ నారాయణపూర్ (పశ్చిమ బెంగాల్)లో ఉన్న పరిశ్రమ ఏది?
1) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
2) హిందుస్థాన్ కేబుల్స్ లిమిటెడ్
3) హిందుస్థాన్ టెలీ ప్రింటర్స్ లిమిటెడ్
4) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

**24.** దేశంలో అతిపెద్ద నౌకా నిర్మాణ కేంద్రం ఏది?
1) కొచ్చిన్ షిప్‌యార్డ్
2) గోవా షిప్‌యార్డ్
3) హిందుస్థాన్ షిప్‌యార్డ్
4) గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్

**25.** మన దేశంలో 'ప్రాగా టూల్స్' ఏ ప్రాంతంలో ఉంది?
1) రాంచీ 2) సికింద్రాబాద్
3) రూర్కెలా 4) బెంగళూరు

**26.** ఫిరోజాబాద్ దేనికి ప్రసిద్ధి?
1) ఇనుము-ఉక్కు 2) సిమెంట్ ఉత్పత్తి
3) రక్షణ సామగ్రి 4) గాజుల తయారీ

**27.** సింద్రీ ఎరువుల కర్మాగారం ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఉత్తరప్రదేశ్ 2) పశ్చిమబెంగాల్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

**28.** బొకారో ఇనుము-ఉక్కు కర్మాగారానికి విద్యుత్ ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది?
1) దామోదర్ వ్యాలీ కార్పొరేషన్
2) హీరాకుడ్ విద్యుత్ ప్రాజెక్ట్
3) భాక్రానంగల్ విద్యుత్ ప్రాజెక్ట్
4) తాల్చేర్ పవర్ స్టేషన్

**29.** సేలం ఇనుము-ఉక్కు కర్మాగారానికి బొగ్గు ఎక్కడి నుంచి లభిస్తోంది?
1) దుర్గ్ 2) కోర్బా
3) నైవేలీ 4) ఝరియా

**30.** మనదేశంలో సముద్ర తీరానికి సమీపంలో స్థాపించిన ఏకైక ఇనుము-ఉక్కు కర్మాగారం ఏది?
1) సేలం ఇనుము-ఉక్కు కర్మాగారం
2) బొకారో ఇనుము-ఉక్కు పరిశ్రమ
3) విశాఖపట్నం ఇనుము-ఉక్కు కర్మాగారం
4) విజయనగరం ఇనుము-ఉక్కు కర్మాగారం

**31.** విజయనగరం ఇనుము-ఉక్కు కర్మాగారం ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) మహారాష్ట్ర 4) గోవా

**32.** ఐఐఎస్‌సీఓ (ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ) ఎక్కడ ఉంది?
1) బర్న్‌పూర్ 2) షిమోగా
3) హీరాకుడ్ 4) దుర్గ్

**33.** పశ్చిమ బెంగాల్‌లో 'బెంగాల్ ఐరన్ వర్క్స్'ను దేనిలో విలీనం చేశారు?
1) టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్
2) ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ
3) విశ్వేశ్వరయ్య ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్
4) బొకారో ఇనుము – ఉక్కు కర్మాగారం

**34.** ఏ మూడు ఇనుము-ఉక్కు కర్మాగారాలను కలిపి 'ఇస్కో'గా ఏర్పాటు చేశారు?
1) భోకారో, కుల్టీ, షిమోగా
2) హీరాకుడ్, దుర్గ్, కుల్టీ
3) కుల్టీ, హీరాకుడ్, బర్న్‌పూర్
4) బర్న్‌పూర్, సేలం, విజయనగరం

**35.** విశ్వేశ్వరయ్య ఇనుము-ఉక్కు కార్మాగారానికి ఇనుప ధాతువు ఏ గనుల నుంచి లభిస్తోంది?
1) మయూర్‌భంజ్ 2) సింగ్‌భమ్
3) దల్లి 4) కెమ్మన్‌గుండి

**36.** విశాఖపట్నం ఇనుము-ఉక్కు కర్మాగారానికి ఇనుము ఏ గని నుంచి సరఫరా అవుతోంది?
1) కెమ్మన్‌గుండి 2) సింగ్‌భమ్
3) బైలదిల్లా 4) గువా గనులు

**37.** బీహెచ్ఈఎల్ ప్లాంట్లు కింద పేర్కొన్న ఏయే ప్రాంతాల్లో ఉన్నాయి?
1) భోపాల్, బెంగళూరు, చెన్నై
2) హైదరాబాద్, రాయ్‌బరేలి, పుణే
3) భోపాల్, తిరుచురాపల్లి, హైదరాబాద్
4) కోద్వార్, చెన్నై, తలూజ

**38.** 'డీజిల్ కాంపోనెంట్ వర్క్స్' ఎక్కడ ఉంది?
1) యెలహంక 2) పాటియాలా
3) పెరంబుదూర్ 4) వారణాసి

**39.** ప్రాగా టూల్స్ పరిశ్రమ వేటిని ఉత్పత్తి చేస్తోంది?
1) రక్షణ సామగ్రి 2) గడియారాలు
3) క్రేన్ యంత్రాలు 4) రోలింగ్ యంత్రాలు

**40.** 'భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెస్సల్స్' ఎక్కడ ఉంది?
1) హైదరాబాద్ 2) దుర్గాపూర్
3) రాంచీ 4) విశాఖపట్నం

**41.** దేశంలో మొదటి చర్మ పరిశ్రమను ఎక్కడ నెలకొల్పారు?
1) ముంబై 2) పుణే
3) కాన్పూర్ 4) బొకారో

**42.** సిమెంట్ పరిశ్రమకు ప్రధాన ముడి వనరు ఏది?
1) బంకమన్ను 2) సున్నపురాయి
3) గాజు 4) మాంగనీస్

**43.** మనదేశంలో స్పాంజ్ ఐరన్ ఉత్పత్తి కేంద్రం ఏది?
1) విశాఖపట్నం 2) భద్రావతి
3) పాల్వంచ 4) బళ్లారి

**44.** దేశంలో ఏ ఇనుము-ఉక్కు పరిశ్రమ ప్రధానంగా 'స్టెయిన్‌లెస్ స్టీల్‌'ను ఉత్పత్తి చేస్తోంది?
1) దుర్గాపూర్ 2) రూర్కెలా
3) భిలాయ్ 4) సేలం

**45.** దేశంలో మొదటి అధునాతన కాగితం పరిశ్రమను ఎక్కడ స్థాపించారు?
1) నేపానగర్ 2) సెరంపూర్
3) టిటానగర్ 4) కాన్పూర్

**46.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) టిటీఘర్ – కాగితం
2) ముర్షిదాబాద్–పట్టు పరిశ్రమ
3) సూరత్ – జనపనార పరిశ్రమ
4) షోలాపూర్ – నూలు వస్త్ర పరిశ్రమ

**47.** మనదేశంలో మొదటి రబ్బరు పరిశ్రమను ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కోజికోడ్ 2) కోల్‌కతా
3) ముంబై 4) నాగ్‌పూర్

**48.** కింది వాటిలో సరికానిది ఏది?
1) సేలం ఇనుము-ఉక్కు కర్మాగారం తమిళనాడులో ఉంది
2) మనదేశంలో పబ్లిక్ రంగంలో స్థాపించిన తొలి ఇనుము-ఉక్కు పరిశ్రమ- భిలాయ్
3) మనదేశంలో అల్యూమినియం పరిశ్రమను 'వార్ బోర్న్' పరిశ్రమ అని పిలుస్తారు
4) ఇండియన్ కాపర్ కార్పొరేషన్ 'ఖేత్రి' పట్టణంలో ఉంది

**49.** కింది వాటిలో సరికాని జత ఏది?
1) డీజిల్ లోకోమోటివ్ వర్క్స్ – వారణాసి
2) వీల్ అండ్ ఎక్సెల్ ప్లాంట్ – యెలహంక
3) ఎలక్ట్రో మోటివ్ ఇంజన్స్ – చిత్తరంజన్
4) పైవన్నీ సరైనవే

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 3 | 5) 3 |
| 6) 1 | 7) 2 | 8) 2 | 9) 4 | 10) 3 |
| 11) 2 | 12) 3 | 13) 1 | 14) 4 | 15) 2 |
| 16) 1 | 17) 4 | 18) 2 | 19) 3 | 20) 4 |
| 21) 2 | 22) 1 | 23) 2 | 24) 3 | 25) 2 |
| 26) 4 | 27) 3 | 28) 1 | 29) 3 | 30) 3 |
| 31) 2 | 32) 1 | 33) 2 | 34) 3 | 35) 4 |
| 36) 3 | 37) 3 | 38) 2 | 39) 1 | 40) 4 |
| 41) 3 | 42) 2 | 43) 2 | 44) 4 | 45) 2 |
| 46) 3 | 47) 2 | 48) 4 | 49) 4 | |

Current Affairs Mobile App
Updated Version
Daily, Weekly, Monthly Updates and Bit banks
Also Find
General Essays, General Knowledge and Jobs
Get it on GOOGLE PLAY
Available for Windows Phone
సాక్షి SAKSHI EDUCATION
www.sakshieducation.com

